ADVERTISING
నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి ఆదివారం 08-03-2026 సంపుటి: 01 సంచిక : 263 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Sunday 08-03-2026 Volume :01 Issue: 263 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
Contact Number
9059328777

## లొంగిపోయిన మావోయిస్టుల బాధ్యత మాదే

### ఇందిరమ్మ ఇండ్లు, నిమ్స్‌లో ఉచిత వైద్యం

- ఎవరి అభీష్టం మేరకైనా నచ్చిన పార్టీల్లో చేరొచ్చు
- గణపతి సహా మిగతా మావోయిస్టులు లొంగిపోవాలి
- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయిన 130 మంది మావోయిస్టు
- మావోయిస్టుల లొంగుబాటు సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)
మావోయిస్టు అగ్రనేత గణపతి సహా ఇతర మావోయిస్టులంతా లొంగిపోవాలని, వారి భవిష్యత్తు భద్రతకు తమ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. తెలంగాణలో లొంగిపోయిన మావోయిస్టులకు నిమ్స్‌లో ఉచిత వైద్యంతోపాటు, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం 130 మంది మావోయిస్టుల లొంగుబాటు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించి, రివార్డులు అందజేస్తామని చెప్పారు.

-మిగతా 2 లో





### ముచ్చటగా మూడో టైటిల్ కొట్టేనా

- నేడు న్యూజిలాండ్‌తో తుది పోరు
- డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ కప్ కొడితే పలు రికార్డులు నమోదు
- రాత్రి 7.00గం॥ల నుంచి

అహ్మదాబాద్
టి20 ప్రపంచకప్ టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది. నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం జరిగే టైటిల్‌కోసం భారత్, న్యూజిలాండ్ జట్లు తలపడనున్నాయి. ఈ ట్రోఫీని భారతజట్టు గెలిస్తే పలు రికార్డులను నెలకొల్ప నుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ ఈ టైటిల్ గెలిస్తే వరుసగా రెండోసారి ఈ టైటిల్‌ను కైవసం చేసుకున్నట్లవుతుంది. అలాగే మూడుసార్లు ఈ టైటిల్‌ను గెలిచిన జట్టునూ నిలవనుంది. ఆతిథ్య హోదాలో టైటిల్ సాధించిన జట్టుగానూ రికార్డు నెలకొల్పనుంది. 2007 నుంచి ఇప్పటివరకు 9 టి20 ప్రపంచకప్ టోర్నీలు జరగ్గా.. వీటిలో ఒక్కసారి కూడా ఆతిథ్య జట్టు టైటిల్ గెలిచిన దాఖలాలు లేవు. అలాగే వరుసగా రెండుసార్లు టైటిల్ కొట్టిన జట్టు ఏదీ లేదు.

-మిగతా 2 లో




### అమరావతిలో ప్రయివేటు శాటిలైట్ల తయారీ

- స్పేస్‌సిటీ, క్రియేటివ్ సిటీలు నిర్మిస్తాం
- జనాభా వృద్ధిపై దృష్టి అవశ్యం
- 'రైసినా డైలాగ్' సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

న్యూఢిల్లీ 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)
అంతర్జాతీయ సమాజ దృష్టిని ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. తొమ్మిది అంశాలతో కూడిన నగరాలను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రయివేటు రంగంలో శాటిలైట్లను కూడా తయారు చేసి లాంచ్ చేసేలా ఓ స్పేస్ సిటీని, డ్రోన్ల కోసం డ్రోన్ సిటీని, ఆవిష్కరణల కోసం క్రియేటివ్ సిటీని నెలకొల్పుతున్నామని చెప్పారు. న్యూఢిల్లీలోని భారతమండపంలో 'రైసినా డైలాగ్' పేరిట శనివారం నాడు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సుకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జై శంకర్, 110 దేశాల నుంచి 2,700 మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, నిపుణులు, వ్యూహకర్తలు హాజరయ్యారు.

-మిగతా 2 లో



### రెండో వారానికి చేరిన పోరు

- ఇరాన్‌పై విరుచుకుపడిన ఇజ్రాయిల్, అమెరికా
- ఇజ్రాయిల్‌కు ఆయుధాలు విక్రయిస్తున్న అగ్రరాజ్యం
- మెహ్రాబాద్ ఎయిర్‌పోర్టులో మంటలు
- జనావాసాలు, పాఠశాలలు, ఆస్పత్రులనూ వదలని యుద్ధోన్మాదం

టెహ్రాన్, వాషింగ్టన్
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్త యుద్ధోన్మాద దాడులతో మధ్యప్రాచ్యంలో మొదలైన పోరు శనివారం రెండో వారంలో ప్రవేశించింది. దాడులు, ప్రతిఘటన చర్యలు విస్తరించడంతో యుద్ధం ఉధృత రూపం దాల్చింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్, ఇస్ఫహాన్‌లపై ఇజ్రాయిల్ తాజాగా దాడులు జరిపింది. ఇజ్రాయిల్ వైమానిక దాడుల కారణంగా టెహ్రాన్‌లోని ప్రధాన వాణిజ్య ఎయిర్‌పోర్టులలో ఒకటైన మెహ్రాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా మంటలు వ్యాపించాయి. పేలుళ్ల ధాటికి విమానాశ్రయం రన్‌వేపై ఉన్న అనేక విమానాలు తగలబడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. నగరంలోని అనేక ప్రాంతాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. భూకంపం వచ్చినట్లు జనావాసాలు ఊగిపోయాయి. శుక్రవారం రాత్రంతా దాడులు జరుగుతూనే ఉన్నాయి.

-మిగతా 2 లో

### బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ లోపాలు


- మమత సర్కార్‌పై రాష్ట్రపతి అసహనం



2 లో

## ఇరాన్ ఓ లూజర్

### ఇరాన్ చాలా తీవ్రంగా దెబ్బతింటుంది



- ఇరాన్ ఓటమిపాలైన దేశం
- అమెరికా, ఇజ్రాయెల్ నిరంతర దాడుల వల్లే ఇది సాధ్యం
- పశ్చిమాసియాలో ఇక ఎవరినీ ఇరాన్ బెదిరించలేదు

న్యూఢిల్లీ 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)
ఇజ్రాయెల్-అమెరికా దాడులతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగిన సంగతి తెలిసిందే. గల్ఫ్ దేశాలపై అటాక్స్ చేసింది. అమెరికా స్థావరాలే లక్ష్యంగా పశ్చిమాసియా దేశాలపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తోంది. ఈ దాడులపై ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. గల్ఫ్ దేశాలకు ఆయన క్షమాపణలు చెప్పారు. ఆ దేశాలపై ఇకపై దాడులు చేయబోము అన్నారు.

-మిగతా 2 లో

### అవినీతిని సహించే ప్రసక్తే లేదు




- చైనా సైన్యంలో రాజకీయ విధేయత పెంచాలి
- ప్లీనరీ సమావేశంలో జి జిన్‌పింగ్

బీజింగ్
చైనా అధ్యక్షుడు గ్జీ జిన్‌పింగ్ శనివారం దేశ సైన్యంలో పార్టీపట్ల రాజకీయ విధేయతను మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ రక్షణ వ్యవస్థను ఆధునీకరించే దిశగా స్థిరంగా, నిరంతరంగా కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు. 14వ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (ఎన్‌పిసి) నాల్గవ ప్లీనరీ సమావేశంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ), పీపుల్స్ ఆర్డ్మ్ పోలీస్ ఫోర్స్ ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

అవినీతికి సైన్యంలో చోటు లేదు
"పార్టీపట్ల విధేయత లేనివారికి, అవినీతిపరులకు సైన్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానం ఉండదు" అని జి హెచ్చరించారు. అవినీతి వ్యతిరేక పోరాటాన్ని మరింత తీవ్రంగా కొనసాగించాలని ఆయన స్పష్టం చేశారు. 2012లో జరిగిన 18వ సిపిసి జాతీయ మహాసభ నుండి ఇప్పటివరకు

-మిగతా 2 లో

## కాళేశ్వరం కూలితే.. ఈ నీళ్లెక్కడివి?



- సీఎం రేవంత్ చిల్లర మాటలు మానుకోవాలి
- ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే ఎండబెడ్తున్నరు
- బీఆర్ఎస్ నాయకులపై కక్షతో ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ కక్ష
- కాళేశ్వరం జలాలతోనే మూసీ శుద్ధికి ప్రణాళికలు
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు
- పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్

కరీంనగర్, 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)
కాళేశ్వరం కూలిందని చిల్లరమాటలు మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. వరద కాలువకు, ఇతర ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడినుంచి వస్తున్నాయో చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్ల ద్వారానే మిడ్‌మానేరు, రంగనాయకసాగర్, పోచమ్మసాగర్, మ ల్లన్నసాగర్‌తోపాటు వరద కాలువను నింపుతున్నారని తెలిపారు.

-మిగతా 2 లో

### దేశంలో 308కి చేరిన అపరకుబేరులు

- గతేడాది కొత్తగా 57 మంది నమోదు
- హురున్ గ్లోబల్ లిస్ట్ 2026 వెల్లడి



న్యూఢిల్లీ 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)
దేశంలో అధిక ధరలతో ప్రజల ఆదాయాలు సన్నగిల్లుతోంటే.. మరోవైపు కుబేరుల సంఖ్య భారీగా పెరుగుతోంది. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2026 నివేదిక ప్రకారం.. భారత్ ఇప్పుడు 308 మంది బిలియనీర్లతో ప్రపంచంలోనే మూడవ ర్యాంక్‌లో నిలిచింది. గడిచిన ఏడాదిలో భారత్‌లో 57 మంది కొత్త బిలియనీర్లు పుట్టుకొచ్చారు. మొత్తం 308 అపర కుబేరుల సగటు సంపద సుమారు రూ.36,570 కోట్లుగా నమోదయ్యింది. వీరందరి మొత్తం సంపద 10 శాతం పెరిగి రూ.112.6 లక్షల కోట్లకు చేరింది. ఇందులో 199 మంది సంపద పెరగ్గా, 109 మంది సంపదలో మార్పు లేకుండా ఉంది.

-మిగతా 2 లో

### గద్దర్ అవార్డుల ప్రకటన

- నాగ చైతన్య, రష్మిక ఉత్తమ నటీనటులు
- చిరంజీవి, కమల్ హాసన్, సింగీతం, అశ్వనీదత్, జయసుధ, నారాయణమూర్తి తదితరులకు స్మారక పురస్కారాలు



హైదరాబాద్,07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిం చే 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్-2025' విజేతలను తాజాగా ప్రకటించింది. సినిమా ఇండస్ట్రీల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ పురస్కారం అందజేయనున్నారు. మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఈ పురస్కార వేడుకను నిర్వహించనున్నారు. శనివారం జ్యూరీ సభ్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి అవార్డుల జాబితా ఫైనల్ లిస్ట్‌ను అందజేశారు.

-మిగతా 2 లో

# ముచ్చటగా మూడో టైటిల్ కొట్టేనా

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగే ఫైనల్లో టీమిండియా టైటిల్ గెలిచి పలు రికార్డును నమోదు చేయాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. టీమిండియా టైటిల్‌ను సాధిస్తే మూడుసార్లు టి20 ప్రపంచకప్ టైటిల్ నెగ్గిన తొలి జట్టుగానూ రికార్డుపుటల్లోకెక్కనుంది. ఇప్పటివరకు భారత్, ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్లు రెండేసిసార్లు టైటిళ్లను సాధించగా.. శ్రీలంక, పాకిస్తాన్, ఆస్ట్రేలియా ఒక్కో సారి మాత్రమే ఈ టైటిల్‌ను కైవసం చేసుకున్నాయి. ఇక న్యూజిలాండ్ జట్టు టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడం ఇదే రెండోసారి మాత్రమే. ఇంతకుముందు 2021లో ఫైనల్‌కు చేరినా ఆస్ట్రేలియా చేతిలో ఓడి రన్నరప్‌కే పరిమితమైంది. భారత్, న్యూజిలాండ్ జట్లు ఇప్పటి వరకు 30 టి20ల్లో ముఖాముఖి తలపడగా.. భారత్ 18మ్యాచుల్లో న్యూజిలాండ్ 11మ్యాచుల్లో విజయం సాధించాయి. ఒక మ్యాచ్ టై కాగా... స్వదేశంలో టీమిండియా 11 మ్యాచుల్లో గెలిస్తే.. కివీస్ 4 టి20ల్లో విజయం సాధించింది. న్యూజిలాండ్ గడ్డపై భారత్ 7, భారత గడ్డపై న్యూజిలాండ్ 5 మ్యాచుల్లో సత్తా చాటాయి. తటస్థ వేదికల్లో కివీస్ 2 మ్యాచ్‌లు గెలిచింది. ఇక టి20 ప్రపంచకప్‌లో ఈ రెండు జట్లు మూడుసార్లు తల పడగా.. మూడు సందర్భాల్లోనూ కివీస్‌దే విజయం.

తడబడుతూనే ఫైనల్‌కు టీమిండియా..

డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారతజట్టు తడబడుతూనే ఫైనల్‌కు చేరింది. ఈ టోర్నీకి ముందు టి20 ఫార్మాట్‌లో విధ్వంస బ్యాటింగ్‌తో చెలరేగిన అభిషేక్ శర్మ.. మెగా టోర్నీలో ఒక్కసారిగా ఫామ్ కోల్పోయాడు. ఇక మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి బౌలింగ్ పరిస్థితి కూడా అంతే దారుణంగా ఉంది. మరోవైపు శివమ్ దూబే బంతితో ధారాళంగా సమర్పించుకుంటున్నాడు... ఇలాంటి సమస్యలు మన జట్టును వేధిస్తున్నాయి. సెమీస్‌లో ఇంగ్లాండ్‌పై 253 పరుగుల భారీ స్కోర్ చేసినా.. గెలిచింది కేవలం 7పరుగుల తేడాతోనే. ఇది భారత శిబిరాన్ని కలవరపాటుకు గురి చేస్తోంది. మరోవైపు సెమీఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై భారీ విజయంతో న్యూజిలాండ్ రెట్టించిన ఉత్సాహంతో ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఈ నేపథ్యంలో తుదిపోరులో ప్రత్యర్థి జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు.

ఫైనల్‌కు బ్యాటింగ్ పిచ్ సిద్ధం...

టి20 ప్రపంచకప్ ఫైనల్ కోసం బ్యాటింగ్ పిచ్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా భారత జట్టు యాజమాన్యం పక్కా వ్యూహంతో వ్యవహరిస్తోంది. ఫైనల్ మ్యాచ్ కోసం ఎర్రమట్టి, నల్లమట్టి మిశ్రమంతో కూడిన 'మిక్స్‌డ్ సాయిల్' పిచ్‌ను ఉపయోగించారు. ముంబయిలో ఇంగ్లండ్‌తో జరి గిన సెమీఫైనల్ తరహాలోనే ఇది కూడా హై-స్కోరింగ్ మ్యాచ్‌కు వేదిక కానుంది. ముఖ్యంగా ఈ పిచ్‌లో నల్లమట్టి కంటే ఎర్రమట్టిని ఎక్కువగా వాడారు. ఎర్రమట్టి కారణంగా పిచ్‌పై బంతికి మంచి బౌన్స్ లభిస్తుంది. దీంతో రెండు ఇన్నింగ్స్‌ల లోనూ బ్యాటింగ్ సులువుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. స్పిన్నర్లకు పెద్దగా సహకారం లభించక పోవచ్చని, ఈ పిచ్‌పై 200 పరుగులు సాధారణ స్కోర్‌గా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పిచ్ టీమిండియా దూకుడైన బ్యాటింగ్ శైలికి సరిగ్గా సరిపోతుందని, సంజూ శాంసన్, అభిషేక్ వంటి బ్యాటర్లు కీలక పాత్ర పోషించడానికి ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు. ఈ మైదానంలో లీగ్ దశలో జరిగిన మ్యాచ్‌లో తొలుత దక్షిణాఫ్రికా 213 పరుగులు చేస్తే.. కెనడా 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసి ఓటమిపాలైంది.

జట్లు(అంచనా)..

ఇండియా: సూర్యకుమార్(కెప్టెన్), అభిషేక్, సంజు శాంసన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, దూబే, హార్దిక్, అక్షర్, బుమ్రా, రింకు సింగ్, వరుణ్ చక్రవర్తి.

న్యూజిలాండ్: సాంట్నర్(కెప్టెన్), షెఫర్ట్(వికెట్ కీపర్), అలెన్, రచిన్ రవీంద్ర, ఫిలిప్స్, చాప్మన్, మిచెల్, నీషమ్, కోంచీ, హెన్రీ, ఫెర్గుసన్.

# లొంగిపోయిన మావోయిస్టుల బాధ్యత మాదే

(మొదటి తరువాయి)

ప్రభుత్వం ప్రకటించిన మావోయిస్టుల రివార్డు చాలా తక్కువగా ఉన్నదని, కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా సరిపోదని ఇటీవల లొంగిపోయిన మావోయిస్టులు తనతో చెప్పి వాపోయారని చెప్పారు. వారి అభ్యర్థన మేరకు ఆరోగ్య భద్రత కార్డు ఇవ్వడమే కాకుండా, నిమ్స్ వంటి దవాఖానల్లో పూ ర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టులకు భూమి కేటాయించే విషయంలో కొంత సందిగ్ధత ఉన్నదని, భూములు అందుబాటులో లేవని చెప్పారు. వరవరరావు వంటి మావోయిస్టులపై కేసులను ఎత్తివేస్తారా అని మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు 'అవన్నీ ఎత్తేయగలిగే కేసులుగా ఉంటే ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుంది.

**గణపతి సహా మిగతా మావోయిస్టులు లొంగిపోవాలి**

కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు మావోయిస్టు అగ్రనేత గణపతి సహా సెంట్రల్, స్టేట్ కమిటీలు, ఇతర వివిధ హోదాల్లో అజ్ఞాతవాసంలో ఉన్న మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని సీఎం కోరారు. 'లొంగిపోయేందుకు గణపతి ఎవరితో చర్చలు జరుపుతున్నారనేది మాకు స్పష్ట త లేదు' అని ఆయన పేర్కొన్నారు. 'లొంగిపోయిన మావోయిస్టులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా? లేక కుటుంబ సభ్యులతో గడుపుతారా? అనేది వాళ్లిష్టం. అని సీఎం తెలిపారు.

**20 ఏండ్ల లోపు వారు 40మంది**

సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో లొంగిపోయిన 130 మంది మావోయిస్టుల్లో 18 నుంచి 20 ఏండ్ల లోపువారు 40 మంది, 21-30 ఏండ్ల లోపు 60 మంది, 31-61 ఏండ్ల వయసు మధ్యలో 30 మంది ఉన్నారు. పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్‌లో 42 మంది ఉన్నారు. వీరిలో ఇద్దరు రాష్ట్ర కమిటీ సభ్యులు, దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు, రీజినల్ కమిటీ సభ్యుడు, డివిజన్ కమిటీ సభ్యులు 10 మంది, ఏరియా కమిటీ సభ్యులు 46 మంది చొప్పున ఉన్నారు. సెంట్రల్ కమిటీ స్టాఫ్‌లో విధులు నిర్వర్తిస్తున్న వారు 10 మంది ఉన్నారు. కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, గ్రేహౌండ్స్ డీజీ అనిల్‌కుమార్, ఇంటెలిజెన్స్ ఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రయివేటు శాటిలైట్ల తయారీ

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా జనాభా వృద్ధిపై తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరముందని తెలిపారు. ప్రజల దృకోణాన్ని కూడా మార్చేందుకు చర్యలు చేపట్టి..సంతాన సాఫల్యత రేటును పెంచాల్సిన అవసరముందని తెలిపారు. ఒక ప్రజాప్రతినిధిగా గతంలో తాను కూడా జనాభా నియంత్రణ గురించి మాట్లాడానని, అయితే ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని ఆయన చెప్పారు. గతంలో పెద్ద కుటుంబ వ్యవస్థలు ఉండేవని, దేశానికి అదో పెద్ద ఆస్తి కూడా అని ఆయన చెప్పుకొచ్చారు. అయితే ప్రస్తుతం పెద్ద కుటుంబాలు కనుమరుగై..మైక్రో ఫ్యామిలీలే మిగిలాయని చెప్పారు. అందువల్ల ఏజింగ్ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న దేశాలు తక్షణమే జనాభా నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు. సంతాన సాఫల్యత రేటు 1.5 నుంచి 2.1కు పెరిగేలా తాము చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం, నెలకు రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సాయం, విద్యా తదితర ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ప్రకటించామని చంద్రబాబు చెప్పారు.

# బెంగాల్ పర్యటనలో ప్రొటోకాల్ లోపాలు

## మమత సర్కార్‌పై రాష్ట్రపతి అసహనం



**న్యూఢిల్లీ** : పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వ ప్రభుత్వంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తర బెంగాల్‌లోని సిలిగురిలో శనివారం నాడు అంతర్జాతీయ సంతాల్ ఆదివాసీ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరుకావాల్సివుంది. అయితే అక్కడ ఈ సదస్సు నిర్వహించేందుకు అధికారులు చివరి నిమిషంలో అనుమతి రద్దు చేశారు. ప్రజలు భారీగా గుమిగూడే అవకాశం ఉందన్న భద్రతా కారణాలను చూపుతూ వేదికను డార్జిలింగ్‌కు మార్చారు. ఈ అంశంపై స్థానికుల ఎదుటే ముర్ము అసహనం వ్యక్తంచేశారు. ప్రోటోకాల్‌తో పాటు సన్నాహాల్లో తలెత్తిన లోపాలను ముర్ము ఎత్తి చూపారు. తాను రాష్ట్రానికి వెళ్లినప్పుడు ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కానీ, కనీసం ఆ రాష్ట్ర మంత్రులు కానీ రాలేదన్నారు. కేవలం మేయర్ మాత్రమే వచ్చారని అన్నారు. సిలిగురిలో 5 లక్షల మంది ప్రజలు తరలివచ్చినా సరిపోయేంత స్థలం ఉందని చెప్పారు. సదస్సు చప్పగా జరగాలని, ఆదివాసీలు ఎవరూ అక్కడకు రావద్దనే ఉద్దేశంతోనే అలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే మమతతో తనకు ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన చెలెల్లు లాంటిదని రాష్ట్రపతి ముర్ము వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ విషయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించారు. "రాష్ట్రపతి వ్యక్తం చేసిన బాధ, వేదన భారతదేశ ప్రజల మనస్సుల్లో అపారమైన విచారాన్ని కలిగించింది. తృణమూల్ ప్రభుత్వం నిజంగా అన్ని పరిమితులను దాటింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానానికి వారి పరిపాలన బాధ్యత వహిస్తుంది" అని ప్రధాని మోదీ ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

# దేశంలో 308కి చేరిన అపరకుబేరులు

(మొదటి తరువాయి)

భారతీయ బిలియనీర్లలో 7 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇక హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ మల్హోత్రా రూ.3.2 లక్షల కోట్లతో మూడవ స్థానంలో నిలవడమే కాకుండా.. టాప్ 10 జాబితాలో ఉన్న ఏకైక మహిళగా గుర్తింపు పొందారు. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ రూ.9.8 లక్షల కోట్ల సంపదతో ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్నారు. గౌతమ్ అదానీ రూ.7.5 లక్షల కోట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నారు. హెల్త్‌కేర్ రంగంలో అత్యధికంగా 53 మంది కొత్త బిలియనీర్లు నమోదయ్యారు. ఇంధన రంగంలో కేవలం 8 మంది బిలియనీర్లు ఉన్నప్పటికీ, అత్యధికంగా రూ.18.3 ట్రిలియన్ల సంపదను ఈ రంగం కలిగి ఉంది. 95 మంది బిలియనీర్లతో ముంబయి భారత్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

వెక్కిరిస్తున్న పేదరికం

హెల్త్‌కేర్, ఎనర్జీ వంటి కీలక రంగాలు ఈ అపర కుబేరులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. మరోవైపు క్షేత్రస్థాయిలో సామాన్యుడి పరిస్థితి మాత్రం దయనీయంగా మారుతోంది. బిలియనీర్ల సంపద 10 శాతం పెరిగినప్పటికీ.. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుడి కొనుగోలు శక్తిని హరిస్తున్నాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్, ఆటో విడిభాగాలు, ఎనర్జీ రంగాల్లో కొత్త కుబేరులు పుట్టుకొస్తున్న తరుణంలోనే అదే ఆరోగ్య సేవలు సామాన్యుడికి అత్యంత ఖరీదైనవిగా మారుతుండటం గమనార్హం. కేవలం ముంబయి వంటి మెట్రో నగరాలు సంపదకు కేంద్రాలుగా మారుతుండగా, గ్రామీణ భారతం ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కోసం పోరాటం చేస్తూనే ఉంది. బిలియనీర్ల సంఖ్య పెరగడం ముందుందు రాబోయే ఆర్థిక అసమానతలకు హెచ్చరికలా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేవలం 308 మంది కుబేరులు ఉండటం కన్నా, కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడటమే నిజమైన అభివృద్ధి అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు

# రెండో వారానికి చేరిన పోరు

(మొదటి తరువాయి)

క్షిపణి స్థావరాలకు కేంద్రమైన కెర్మన్‌షా నగర పరిసరాలలో కూడా పేలుళ్లు సంభవించాయి. టెహ్రాన్, సెంట్రల్ ఇరాన్‌లోని క్షిపణి లాంఛర్లు, ఇతర లక్ష్యాలపై తాజాగా 80 యుద్ధ విమానాలు దాడి చేశాయని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. టెహ్రాన్‌లోని భూగర్భ సైనిక బంకర్‌ను యాభై జెట్ విమానాలు ధ్వంసం చేశాయని ఇజ్రాయిల్ రక్షణ దళం ప్రకటించింది. ఈ బంకర్ ఇరాన్ సుప్రీం నేత ఖమేనీకి చెందిన భవన సముదాయాల కింద ఉంది. కాగా ఇరాన్‌పై బాంబు దాడులను ముమ్మరం చేస్తానని అమెరికా హెచ్చరించింది. నిన్నటి వరకూ సైనిక స్థావరాలు, రాజకీయ కేంద్రాల పైనే దాడులు చేసిన ఇజ్రాయిల్, అమెరికా సేనలు ఇప్పుడు జనావాసాలు, పాఠశాలలు, ఆస్పత్రులను కూడా వదలడం లేదు. తమ దేశంలోని జనావాసాలపై దాడులు చేస్తున్నారని, ఇది యుద్ధ నేరాల కిందికే వస్తుందని ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమిర్-సయీద్ ఇరావనీ భద్రతా మండలికి ఫిర్యాదు చేశారు. దేశాన్ని కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'లో భాగంగా అమెరికా ఇప్పటి వరకూ ఇరాన్‌లోని మూడు వేల లక్ష్యాలపై దాడులు జరిపింది. లెబనాన్‌లోని హెజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకొని బీరుట్‌లో ఇజ్రాయిల్ దాడులు కొనసాగుతున్నాయి. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాల్సిందిగా ఇజ్రాయిల్ హెచ్చరిస్తోంది. బాంబు దాడులు ప్రారంభమైన తర్వాత ఇప్పటి వరకూ మూడు లక్షల మంది ప్రజలు ప్రాణభయంతో వేరే ప్రాంతాలకు చేరుకున్నారు.

# ఇరాన్ ఓ లూజర్

(మొదటి తరువాయి)

అయితే అవి తమపై ప్రత్యక్ష దాడికి దిగితే మాత్రం స్పందించే హక్కు ఇరాన్ కు ఉందని ఆయన తేల్చి చెప్పారు.గల్ఫ్ దేశాలపై దాడులు చేయము అంటూ ఇరాన్ అధ్యక్షుడు చేసిన ప్రకటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్ ను లూజర్ (ఓడిపోయిన దేశం)గా అభివర్ణించారు ట్రంప్. పొరుగు దేశాలకు క్షమాపణలు చెప్పి మరీ ఇరాన్ లొంగిపోయిందన్నారు. ఇకపై దాడులు చేయబోమని ఇరాన్ హామీ కూడా ఇచ్చిందన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ నిరంతర దాడుల వల్లే ఇది సాధ్యమైందన్న ట్రంప్.. పశ్చిమాసియాను ఇరాన్ ఇక బెదిరించలేదని అన్నారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ పెట్టారు ట్రంప్. "పరాజయం పాలైన ఇరాన్.. గల్ఫ్ దేశాలకు క్షమాపణలు చెప్పి లొంగిపోయింది. ఇకపై వారిపై కాల్పులు జరపనని హామీ ఇచ్చింది. ఈ వాగ్దానం కేవలం అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగానే జరిగింది. వారు మధ్యప్రాచ్యాన్ని స్వాధీనం చేసుకుని పాలించాలని చూస్తున్నారు. వేల సంవత్సరాలలో, చుట్టుపక్కల ఉన్న మధ్యప్రాచ్య దేశాల చేతిలో ఇరాన్ ఓడిపోవడం ఇదే మొదటిసారి". వారు, 'ధన్యవాదాలు అధ్యక్షుడు ట్రంప్' అని అన్నారు. నేను, 'స్వాగతం!' అని అన్నాను. ఇరాన్ ఇకపై 'మధ్యప్రాచ్యంలో ఎవరినీ బెదిరించ లేదు'. ఇరాన్ ఇప్పుడు ఓటమిపాలైన దేశం. వారు లొంగిపోయే వరకు లేదా పూర్తిగా కూలిపోయే వరకు అనేక దశాబ్దాల పాటు అలాగే ఉంటారు! ఈరోజు (మార్చి 7న) ఇరాన్ తీవ్రంగా దెబ్బతింటుంది. దుష్ట ప్రవర్తన కారణంగా ఇరాన్ పూర్తిగా విధ్వంసం కానుంది" అంటూ ట్రూత్ సోషల్ లో పోస్ట్ పెట్టారు ట్రంప్.

# గద్దర్ అవార్డుల ప్రకటన

(మొదటి తరువాయి)

చిరంజీవికి ఎన్టీఆర్ నేషనల్ అవార్డు, అశ్వినీ దత్‌కు నాగిరెడ్డి-చక్రపాణి అవార్డు, సింగీతం శ్రీనివాసరావుకు బీఎన్‌రెడ్డి అవార్డు, కమల్‌హాసన్‌కు పైడి జయరాజ్ అవార్డు, జయసుధకు అక్కినేని స్పెషల్ (ఫిమేల్) అవార్డు, సుద్దాల అశోక్ తేజకు సి నారాయణ రెడ్డి అవార్డు, రమేష్‌కు ప్రసాద్‌కు రఘుపతి వెంకయ్య అవార్డు, ఆర్.నారాయణ మూర్తికి కాంతారావు అవార్డు వరించాయి.

**అవార్డు విజేతలు**

ఉత్తమ నటుడు -- నాగ చైతన్య (తండేల్), ఉత్తమ నటి -- రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్), ఉత్తమ చిత్రం -- రాజు వెడ్స్ రాంబాయి, ఉత్తమ ద్వితీయ చిత్రం -- దండోరా, ఉత్తమ తృతీయ చిత్రం -- ది ప్రీ వెడ్డింగ్ షో, బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఆన్ నేషనల్ ఇంటిగ్రేషన్ -- తండేల్, ఉత్తమ పర్యావరణ చిత్రం -- ఇగ్వా, ఉత్తమ డెబ్యూ ఫీచర్ ఫిల్మ్ -- లిటిల్ హార్ట్స్, ఉత్తమ వినోదాత్మక చిత్రం -- సంక్రాంతికి వస్తున్నాం, ఉత్తమ సోషల్ మెసేజ్ చిత్రం -- కోర్టు, ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ మూవీ -- మిరారు, ఉత్తమ బాలల చిత్రం -- అనగనగా

**కొత్త సినిమాలు**

ఉత్తమ డెబ్యూ దర్శకుడు -- సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి), ఉత్తమ సపోర్టింగ్ నటుడు -- శివాజీ, ఉత్తమ సపోర్టింగ్ నటి -- భూమిక, ఉత్తమ సంగీత దర్శకుడు -- మార్క్ కె రాబిన్ (దండోరా), ఉత్తమ నేపథ్య గాయకుడు -- అనురాగ్ కులకర్ణి (రాజు వెడ్స్ రాంబాయి), ఉత్తమ నేపథ్య గాయని -- సాహితి చాగంటి (కన్నప్ప), ఉత్తమ హాస్యనటుడు -- కృష్ణ తేజ (జిగ్రీస్), ఉత్తమ బాలనటుడు -- రోహన్ రారు (ప్రీ వెడ్డింగ్ షో), ఉత్తమ కథా రచయిత -- గుణశేఖర్ (యుఫోరియా), ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ -- అనిల్ రావిపూడి, ఉత్తమ గేయ రచయిత -- నందకిశోర్ (కుబేర), ఉత్తమ సినిమా టోగ్రాఫర్ -- కార్తిక్ ఘట్టమనేని (మిరారు), ఉత్తమ ఎడిటర్- శ్రీకర్ ప్రసాద్ (మిరారు), ఉత్తమ ఆడియోగ్రాఫర్ -- ఎం.ఆర్ రాధాకృష్ణన్ -- కిష్కింధ పురి, ఉత్తమ కొరియోగ్రాఫర్ -- ఆట సందీప్ -- గిర గిర గిర, ఉత్తమ ఆర్ట్ డైరెక్టర్ -- తోట తరణి (ఛాంపియన్), ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ -- గోవింద్ (అఖండ 2), ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ -- చంద్రకాంత్ (చాంపియన్), ఉత్తమ స్పెషల్ జ్యూరీ ఫిల్మ్ -- 23, ఉత్తమ మేల్ యాక్టర్, చైతూ జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి)స్పెషల్ జ్యూరీ హీరోయిన్ -- అనంతిక (8 వసంతాలు), స్పెషల్ జ్యూరీ హీరో -- రోషన్ (చాంపియన్)

**ఉత్తమ డాక్యుమెంటరీ ఫిల్మ్**

మహామనిషి డాక్టర్ ఏఎస్ రావు -- బాల బ్రహ్మాచారి పూసపాటి, యూనిటి (మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్) -- చిరందాస్ శ్రీకాంత్, ది ఫస్ట్ యాక్షన్ హీరో పైడి జయరాజ్ ప్రస్థానం -- పొన్నం రవిచంద్ర

**ఉత్తమ లఘు చిత్రాలు**

వనజీవి రామయ్య -- భూసం రవీంద్రనాథ్, మౌనమే నీ భాష -- రవీంద్రవర్మ ఇందుకూరి, విశ్వాస్ హనుకర్, సైబర్ స్లేవరీ -- కె.నీలిమ, ఉత్తమ సినీ విమర్శకుడు -- హెచ్ రమేశ్‌బాబు


# కాళేశ్వరం కూలితే..ఈ నీళ్లెక్కడివి?

(మొదటి తరువాయి)

ఒకవైపు కాళేశ్వరం ప్రా జెక్టు 6, 8 ప్యాకేజీల నుంచి మోటర్ల ద్వారా నీటిని ఎత్తిపోస్తూనే మరోవైపు ప్రాజెక్టు కూలిపోయిందని కాళేశ్వరాన్ని వాడకుండానే దేశంలోనే అత్యధిక పంటలను పండిస్తున్నామని రేవంత్, కొందరు మంత్రులు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.కాళేశ్వరం నీళ్లతో రిజర్వాయర్లు నింపుతున్నది నిజం. లక్షల ఎకరాల్లో పంటలు పండుతున్నది నిజం. అందుకే ఇవాళ వరద కాలువ దగ్గరికి వచ్చి రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు వివరించే ప్రయత్నం చేస్తున్నం' అని చెప్పారు. మేడిగడ్డ కు సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేయాలని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చినా బీఆర్‌ఎస్‌పై పగతో సీఎం రేవంత్ ఉద్దేశపూర్వకం గా జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఫలితంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ ఇప్పటికైనా పిచ్చికూతలు మానుకొని మిగిలిన కాల్వ లు తవ్వి ఆయకట్టును పెంచాలని హితవు పలికారు. తమ హయాంలోనే రూ.2,052 కోట్లు ఖర్చుచేసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశామ ని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో మిడ్‌మానేరు పనులు కేవలం 25శాతం మాత్రమే జరిగాయని, తమ ప్రభుత్వ హయాంలోనే రూ.1,586 కోట్లు ఖర్చు చేసి, 90శాతం కాంక్రీట్, ఎర్త్ పనులు, వంద శాతం గేట్ల పనులు పూర్తి చేశామని స్పష్టంచేశారు. మరో రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం కింద వరద కాలువను సజీవంగా మార్చామని వివరించారు. ఆ తర్వాత మధురానగర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు పుట్టం రవీంద్రనాథ్ ఠాగూర్, ఎడ్ల అనిల్ ఆధ్వర్యంలో కేసీఆర్ కప్ విజేతలకు బహుమతులు అందజేశారు. చొప్పదండి నియోజకవర్గంలోని 500మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా పార్టీలోకి ఆహ్వానించారు.

# అవినీతిని సహించే ప్రసక్తే లేదు

(మొదటి తరువాయి)



పార్టీ నాయకత్వం సైన్యంలో రాజకీయ సంస్కరణలు తీసుకొచ్చిందని, గణనీయమైన ఫలితాలు సాధించిందని ఆయన గుర్తు చేశారు.

**15వ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలు**

2026-2030 15వ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలోనే నిధుల వినియోగం, అధికార వినియోగం, నాణ్యత నియంత్రణ వంటి కీలక రంగాలపై కఠినమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ఆదేశించారు. ఆధునిక ఆయుధాలు, పరికరాలు, రాజకీయంగా నిబద్ధత కలిగిన సైనికుల చేతుల్లో మాత్రమే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జాయింట్ ఆపరేషన్స్, అధునాతన సాంకేతికత, వ్యూహాత్మక నిర్వహణలో నిపుణులైన సిబ్బందిని తయారు చేయాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఎంసి ఉపాధ్యక్షుడు జాంగ్ షెంగ్‌మిన్ కూడా పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి: ఎమ్మెల్యే

**● పట్టణాలు గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వ లక్ష్యం**



**ఉమ్మడి వరంగల్ జిల్లా, మార్చి 7 (నేటి దర్శిని బ్యూరో):**
పట్టణాలు గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన పరిశుభ్రత ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ మంత్రి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపురం చెరువు సమీపంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , నగర మేయర్ గుండు సుధారాణి, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానికులతో ఎమ్మెల్యే, మేయర్ ప్రమాణం చేయించి అందరూ బాధ్యతగా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సానిటరీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత: ఎంపీ

**● ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**

**● హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం**




**ఉమ్మడి వరంగల్, మార్చి 7 (నేటి దర్శిని బ్యూరో):**
ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రగామిగా తెలిపేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ( దిశా) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గత దిశా సమావేశంలో నిర్ణయించిన అంశాలపై తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమ, జిల్లా వైద్య ఆరోగ్య, విద్యా, వ్యవసాయ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య, నీటిపారుదల, గనులు, భూగర్భ జల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, జిల్లా ముఖ్య ప్రణాళిక తదితర శాఖలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో దిశా కమిటీ ఛైర్ పర్సన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్ పై దృష్టి సారించాలని అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉండాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యేంతవరకు స్నాక్స్ అందజేయాలన్నారు. గర్ల్స్ హాస్టల్ ను తెచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ సోలార్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని, వాటిని ఏర్పాటు చేయడం ద్వారా నిరంతరాయంగా సోలార్ విద్యుత్ నఅందజేయవచ్చున్నారుప్రభత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ ఉండాలనేది ఎంతో ముఖ్యమనిసుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఇచ్చిందని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వైద్య ఆరోగ్య సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు పటిష చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జి- రామ్ జీ పథకం గైడ్లైన్స్ తెలియజేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు నివారణకు చర్యలు చేపట్టాలని నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ దీపాలు లేవని, వెంటనే అమర్చాలని అన్నారు. వచ్చే దిశా సమావేశానికి అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులపై సమగ్ర వివరాలతో హాజరుకావాలని అన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బాలికలకు వేసే హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం, అదేవిధంగా టీజీ రెడ్కో ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించిన పోస్టర్లను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజ్ ,గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ హాయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**● మహిళా పోలీసులకు సన్మానం**




**చైతన్యపురి, మార్చి07 (నేటి దర్శిని):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఎస్.హెచ్.ఓ కే. సైదులు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా అధికారులను మరియు సిబ్బందిని ఎస్.హెచ్.ఓ కే. సైదులు మరియు డి.ఐ గురు స్వామి ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. సన్మానం పొందిన వారిలో ఉమెన్ పోలీసు కానిస్టేబుల్ లు డి. మౌనిక, దుర్గ, చంద్రకళ, వజ్రమ్మ, మీనా కుమారి, భవాని, రమణ, సోని, ధరణి ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్.హెచ్.ఓ కే. సైదులు మాట్లాడుతూ.. పోలీస్ వ్యవస్థలో మహిళా సిబ్బంది కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. వృత్తిపరమైన బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సమాజ రక్షణలో మహిళా పోలీసులు చూపుతున్న నిబద్ధత గర్వకారణమని ఆయన ప్రశంసించారు. మహిళా సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు భద్రయ్య, వెంకటయ్య, గోవర్ధన్, విక్రమ్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆధ్వర్యంలో ఇంటి వద్దకే భద్రాది రామయ్య తలంబ్రాలు



**ఉమ్మడి వరంగల్, మార్చి 6 (నేటి దర్శిని బ్యూరో):**
భద్రాచలం శ్రీ రామ చంద్ర మూర్తి కోటి గోటి ముత్యాల తలంబ్రాలను ఇంటి వద్దకు అందించే కార్యక్రమాన్ని తెలంగాణ ఆర్టీసీ ఏర్పాటు చేసినట్లు వరంగల్ రీజనల్ మేనేజర్ ఉదయభాను తెలిపారు. తలంబ్రాల బుకింగ్ ఆప్షన్ పై క్లిక్ చేసి బుక్ చేసుకున్న వారికి రూపాయలు151 లకు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా సీతారాముల తలంబ్రాల పోస్టర్లను ఆవిష్కరించారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి: మంత్రి కొండా సురేఖ



**ఉమ్మడి వరంగల్, మార్చి7(నేటి దర్శిని బ్యూరో):**
మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ నగరంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34 ,35 డివిజన్లో 157 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జి డబ్ల్యూ ఎం సి మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, అధికారులు, రిసోర్స్ పర్సన్స్ పార్వతి, సుప్రియ, పావని, మహిళలు పాల్గొన్నారు.

# వరంగల్ నగరంలో అగ్ని ప్రమాదానికి ఫర్నిచర్ షాప్ దగ్ధం

**● ఈ అగ్ని ప్రమాదంలో భారీ ఆస్తి నష్టం**




**ఉమ్మడి వరంగల్, మార్చి7(నేటి దర్శిని బ్యూరో):**
వరంగల్ నగరంలోని జె పి ఎన్ రోడ్ లో దత్తాత్రేయ ఫర్నిచర్ షాప్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దుకాణంలోని ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా అగ్నికి దగ్ధమైనాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించింది. ప్రమాదం కారణంగా రోడ్డుకి ఇరువైపుల భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. వరంగల్ నగరంలో ప్రధాన వ్యాపార కేంద్ర స్థలం కావడంతో అనేక షాపుల యాజమాన్యాలు భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటనలో భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియవలసి ఉంది.

# నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేత గంట రవికుమార్ ఫౌండేషన్



**ఉమ్మడి వరంగల్, మార్చి 7(నేటి దర్శిని బ్యూరో):**
వరంగల్ నగరంలోని 34వ డివిజన్ కి చెందిన సుంకనపెల్లి కళావతి చంద్రమోహన్ దంపతుల కుమార్తె అఖిల వివాహం పురస్కరించుకొని గంటా రవికుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ మాట్లాడుతూఒక పేద కుటుంబానికి అండగా నిలవడం మా సామాజిక బాధ్యత అని, నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు తమ శక్తి మేర సహాయం చేయడం సంతోషాన్నిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు, తమ కష్ట సమయంలో అండగా నిలిచిన గంట రవికుమార్ ఫౌండేషన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంపాదకీయం

## మార్చి 8' ఒక యుద్ధగీతం!




యుద్ధగీతం' స్త్రీ లింగం కాదు. అది పీడితులు పెట్టుబడిపై చేసిన రణభేరీ! క్లారాజెట్కిన్, రోజా లుంగ్జెంబర్గ్, లాపాషనారా.. ఇంకెందరో.. ఆ పోరాటంలో కొన్ని మైలురాళ్లు, మధుర జ్ఞాపకాలు. పెట్టుబడిపై, ఫాసిస్టు పాలకులపై దండెత్తిన ధీశాలురు. అందుకే, పోరాడే శక్తులకు 'ఆరాధ్య దైవాలు'. కాబట్టే ఆ ఆనవాళ్ళను చెరిపేసే పనిలో పాల కులున్నారు. కొన్ని తరగతుల ఉద్యోగినులకు పాలకులు ప్రత్యేకగా పంపిణీ చేసే పట్టుచీరలు, కొన్నిరంగాల్లో డొల్ల సినీగీతాల వేడుకల స్థాయికి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవా'న్ని దిగజార్చారు. ఆ రోజు పెట్టుబడి అంతులేని దాహార్తికి గొంతులో అడ్డుపడ్డ సబలల సమరనాదం.పురుషులు సంఘటితపడితే చాలదనీ, 'మేముసైతం' అంటూ శ్రామిక మహిళలు స్వేచ్ఛా సమానత్వాల కోసం బలిపీఠమెక్కేందుకూ, తుపాకుల కెదురెళ్లేందుకు సిద్ధపడ్డ సందర్భం 'మార్చి 8' మహిళా దినోత్సవం. వాళ్లు ధిక్కార స్వరాలు, పోరాటాల పూదోటలో పూసిన ఎర్రమందారాలు. అమెరికన్ కోర్టుల్లో బహిరంగంగా 'నా చిరునామా నా చెప్పులనడగండి అది నాతోనే ప్రయాణం చేస్తుంద'ని చెప్పగల మదర్ జోన్స్‌లాంటి ధీశాలుర కేరాఫ్ అడ్రెస్ మహిళా దినోత్సవం! కన్నీళ్లతో సావాసం చేసినోళ్ళు, లాఠీలతో తలపడినోళ్లు బులెట్లకు తమ రక్తంతో వీరతిలకం దిద్దినవారి వారసత్వమే మహిళా దినోత్సవం. కష్టాలకు ధైర్యం చెప్పినవాళ్లు. అది 'ఆడో'ళ్లదేకాదు, 'ఈడో'ళ్లదే! మనోళ్లదే! అందుకే, ఆడా, మగా తేడా లేకుండా పెట్టుబడితో తలబడినోళ్ల జాతర అది. మార్చి 8కి పునాదీ, పూర్వ రంగమది! మహిళా దినోత్సవం పెట్టుబడిదాడికి ప్రతిఘటన! గాలీ వెలుతురూ లేని చీకటి గుయ్యారాల్లో 14-17 గంటల బండచాకిరీ. దాదాపు ప్రసవించే సమయం వరకూ యంత్రాల మధ్యనే పడుండేవారు మహిళా కార్మికులు. తోటి పురుష కార్మికులకే హీనమైన జీతాలు. మహిళా కార్మికుల పని మరింత దౌర్భాగ్యం. అయినా అనుత్పాదక ఇంటి చాకిరీ నుండి ఫ్యాక్టరీల్లోకి ప్రవేశం ఈ మహిళలకు విముక్తి దొరకడమేగాక, వారిని స్వంత వ్యక్తిత్వంగల పౌరులుగా తీర్చిదిద్దింది అంటాడు మార్క్స్. వేతన బానిసత్వానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమాల్లో సివంగులై దూకేలా చేసిన ఆ పాత్రే 'మార్చి 8'కి దారితీసింది. మన దేశంలో పెట్టుబడిదారీ దేశాలను చూసి చొంగకార్చుకునేవారు, వారి పద్ధతుల గురించి ముచ్చట పడేవారు 'తాజ్‌మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీల' గురించి ఆలోచించరా?! 1857లో వేలాదిమంది మహిళలు అమెరికా చరిత్రలో మొదటిసారి సమ్మెచేశారు. "ఆకలితో చావడంకన్నా పోరాటంలో చావడం మంచిద"న్న పిలుపు వారిని కదిలించింది. ఆ న్యూయార్క్ బట్టల మిల్లు మహిళలపై పోలీసులు జరిపిన దాడిలో 146 మంది అసువులు బాసారు. ఇటువంటి పోరాటాలు ఎన్నో.. ఎన్నో దేశాల్లో జరిగిన తర్వాత మహిళలకు ఓటుహక్కు వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపాధి దొరికింది. ఉద్యోగ భద్రత వచ్చింది. దీన్లో సోషలిస్టు, కమ్యూనిస్టు మహిళల పాత్ర ప్రశంసార్హమైంది. తమకూ, తమ బిడ్డలకూ తిండి (బ్రెడ్) కావాలనీ, తమ భర్తలను యుద్ధం నుండి వెనక్కి పిలవాలని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో మార్చి 8న మహిళలు ప్రారంభించిన ఉద్యమం దావానలమై రష్యన్ సామ్రాజ్య పతనానికి దారితీసింది. సోవియట్ యూనియన్ అధికారయుతంగా మార్చి ఎనిమిదిని మహిళా దినంగా జరిపింది. నేడు 1977 నుండి ఐక్యరాజ్యసమితి మహిళా సమానత కోసం మార్చి 8ని గుర్తించింది. భూస్వాములతో మిలాఖత్ అయిన పెట్టుబడిదారీ పాలన సాగుతున్న భారతదేశంలో పునాది వర్గాలైన వ్యవసాయ కార్మికులు, కార్మికులు కులవ్యవస్థ బంధనాల్లో చిక్కుకుని ఉన్నారు. ఈ వివక్షలో కీలకంగా బలయ్యేది స్త్రీలే! వర్గంలో భాగంగా మహిళలెదుర్కొనే దోపిడీ పీడన ఒక కీలకకర్తవ్యంకాగా, భారత సమాజంలోని పౌరులుగా మహిళ లెదుర్కొంటున్న వివక్ష, మహిళలుగా ఎదుర్కొంటున్న అణిచివేత, హింసల ప్రతిఘటన మరో ప్రధాన సమస్య. కుల, వర్గ పీడనలను వ్యతిరేకించడం ఒక అంశమైతే, నేటి మోడీ సర్కార్ లేబర్ కోడ్స్‌తో మహిళల జీవితాన్ని ప్రమాదంలోకి నెడుతోంది. ఒక పక్క మహిళల పాత్రను మనువాద సిద్ధాంతం ద్వారా దిగజారుస్తుండగా, మరోవైపు రాత్రివేళల్లో మహిళలతో చాకిరీ చేయించడం, గనుల్లోకి మహిళల్ని దింపడం వంటివి అమల్లోకి తెస్తున్నది. మహిళలు ప్రధానంగా ఆధారపడిన టెక్స్‌టైల్ రంగంలో 12 గంటల పని అమల్లోకొచ్చింది. సెస్స్ చట్టం రద్దుతో భవన నిర్మాణం, బీడీవంటి రంగాల్లోని మహిళలు అనేక సౌకర్యాలు కోల్పోయి నానా అగచాట్లూ పడుతున్నారు లేదా పడబోతున్నారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' అంటే కేవలం ఉత్సవంకాదు. పేరంటం అంతకన్నా కాదు. అదొక పోరాటాల వారసత్వం! ఒక జ్ఞాపిక! సుమారు రెండొందలేళ్ల క్రితం గడ్డకట్టిన శ్రామిక మహిళల రక్తం గురించికాదు.. పెట్టుబడి దోపిడీపై నేటికీ ఉప్పెనై ఉరుకుతున్న, ఉడుకుతున్న ఎర్రెర్రని పోరుబాట శ్రామిక మహిళా దినోత్సవం!

# కీలకమైన అమెరికా రేడార్‌ను పేల్చేసిన ఇరాన్

**దుబాయ్ 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)**
అమెరికా-ఇజ్రాయెల్ దళాలకు ధీటుగా ఇరాన్ బదులిస్తున్నది. గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలపై విరుచుకుపడుతున్నది. అయితే వార్ మొదలైన తొలి రోజుల్లోనే అమెరికాకు చెందిన కీలక రేడార్‌ను ఇరాన్ పేల్చివేసింది. జోర్డాన్‌లోని మువాఫక్ సల్టీ ఎయిర్‌బేస్ వద్ద ఉన్న ఏఎన్-టీపీవై-2 రేడార్‌ను ఇరాన్ ధ్వంసం చేసినట్లు శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా నిర్ధారించారు. ఏఎన్-టీపీవై-2 రేడార్‌ను థాడ్ క్షిపణి బ్యాటరీగా వాడుతారు. శత్రు దేశ క్షిపణులు, డ్రోన్ల రాకలను ఈ రేడార్ పసికట్టి .. మిస్సైల్ వ్యవస్థకు సమాచారం ఇస్తుంది. అయితే జోర్డాన్, సౌదీ అరేబియా, యూఏఈ దేశాల్లో ఉన్న అమెరికా మిస్సైల్ ఇంటర్‌సెప్టార్ రేడార్ కేంద్రాలను ఇరాన్ ధ్వంసం చేసినట్లు శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా



అంచనా వేస్తున్నారు. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్ వద్ద ఉన్న రేడార్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. దీంతో పాటు యూఏఈలోని సదర్, రువాయిస్‌లో ఉన్న అమెరికా రేడార్లు కూడా ధ్వంసమైనట్లు శాటిలైట్ పిక్స్ ద్వారా భావిస్తున్నారు.మిస్సైల్ దాడులను పసికట్టడంలో రేడార్లు కీలకంగా వ్యవహరిస్తాయి. టార్గెట్ దిశగా వస్తున్న బాలిస్టిక్ క్షిపణులను రేడార్లు పసికట్టడం వల్లే యాంటీ మిస్సైల్ వ్యవస్థ యాక్టివేట్ అవుతుంది. అయితే ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న థాడ్ మిస్సైల్ వ్యవస్థకు చెందిన 8 బ్యాటరీలు ఆపరేషన్‌లో ఉన్నాయి. రెండు యూఏఈ దగ్గర, ఒకటి సౌదీ అరేబియా వద్ద ఉన్నాయి. ఇక ఇరాన్‌కు సుమారు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న జోర్డాన్‌లోని సాల్టి ఎయిర్‌బేస్‌లో కూడా ఓ థాడ్ బ్యాటరీ ఉన్నది. థాడ్ రేడార్ సిస్టమ్‌ను ఏఎన్-టీపీవై-2గా పిలుస్తారు. ఇది ట్రాన్స్‌పోర్టబుల్ రేడార్. రేథియాన్ కంపెనీ దీన్ని ఉత్పత్తి చేస్తున్నది. సుమారు 50 కోట్ల బిలియన్ల ఖరీదైన రేడార్ వ్యవస్థ అమెరికా వద్ద ఉన్నట్లు తెలుస్తోంది.

# నిరుద్యోగ యువతకు రూ.1,500 సాయం..

### పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రకటన

**న్యూఢిల్లీ 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)**
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పశ్చిమ బెంగాల్ ఓటర్లను ఆకట్టుకునేందుకు సీఎం మమతా బెనర్జీ ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు మరో ఉచిత పథకానికి శ్రీకారం చుట్టారు. పదో తరగతి పాసైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.1,500 ఇస్తామని ప్రకటించారు. మార్చి 7, శనివారం నుంచే 'యువ సతి' పేరుతో ఈ పథకం ప్రారంభమవుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో మమతా బెనర్జీ ఈ ప్రకటన చేశారు. నిజానికి ఈ పథకం ఏప్రిల్ నుంచి ప్రారంభం కావాలని, కానీ, ఈ రోజు నుంచే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ప్రకారం పదో తరగతి పాసైన 21-40 ఏళ్ల మధ్య గల యువతీ యువకులకు ప్రతి నెలా నిరుద్యోగ భృతి



కింద ప్రతి నెలా రూ.1,500 ప్రభుత్వం నుంచి అందుతాయి. ఈ రోజు నుంచే ఈ పథకం ప్రారంభమవుతుంది. అయితే, నిరుద్యోగులకే కాకుండా ఇతర చదువులు చదువుతున్న వారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. అంటే ఉద్యోగం, వేతనాలు లేకుంటే చాలు ఈ పథకాన్ని పొందవచ్చు. అలాగని ఇతర ఆర్థిక లబ్ధి చేకూర్చే ప్రభుత్వ పథకాలు పొందకూడదు. స్కాలర్‌షిప్‌లకు మాత్రం మినహాయింపు ఉంటుంది. పంజాబ్‌లో 21-40 ఏళ్ల మధ్య గలవారు కోటి మంది వరకు ఉన్నారు. వీరంతా యువ సతి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. అయితే, వీరిలోంచి నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల్ని ఎంపిక చేసి నగదు అందజేస్తారు.కాగా.. తమ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తోందని మమతా బెనర్జీ అన్నారు. తన పాలనలో నిరుద్యోగం 40 శాతం తగ్గిందని, 40 లక్షల మంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చామన్నారు. అందులో 10 లక్షల మంది ఇప్పటికే ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. బెంగాల్‌లో వలస కార్మికులకు కూడా ప్రభుత్వం శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పిస్తుందన్నారు. రైతులకు కూడా ఆర్థిక సాయం అందిస్తున్నామని, భూమి లేని వారికి కూడా ఆర్థికంగా చేయూతనిస్తున్నామని వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లో మరో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నెల చివర లేదా వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

# ఇండియాను కాదని పాకిస్తాన్‌కు ట్రంప్ ప్రాధాన్యం..

### భారీ తప్పిదం అంటున్న ఆస్ట్రేలియా మాజీ ప్రధాని

**న్యూఢిల్లీ 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాకన్నా పాకిస్తాన్‌కు కొన్నిసార్లు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు కనిపిస్తుంది. ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌లతో ట్రంప్ సమావేశమయ్యాడు. అయితే, ఈ వైఖరిపై ఆస్ట్రేలియా మాజీ ప్రధాని టోనీ అబాట్ స్పందించారు. ఇండియాను దూరం పెట్టి పాకిస్తాన్‌కు ట్రంప్ ప్రాధాన్యం ఇవ్వడం భారీ తప్పిదమని టోనీ అభిప్రాయపడ్డారు.ఈ మేరకు ఒక మీడియా సంస్థతో టోనీ మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రంప్ తీరును తప్పుబట్టారు.



భారత్‌తో ట్రంప్ అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. "ట్రంప్ అనుసరిస్తున్న విదేశాంగ విధానానికి నేనేమీ అభిమానిని కాదు. ఈ విషయంలో ట్రంప్ చేస్తున్న అతిపెద్ద తప్పిదం ఇండియాను తక్కువగా చూడటం. టారిఫ్‌లతో ఇండియాను ఇబ్బంది పెడుతున్నారు. అలాగే పాకిస్తాన్, ఇండియా మధ్య యుద్ధాన్ని తానే ఆపానని చెబుతారు. పైగా ఇటీవల వైట్‌హౌజ్‌లో పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌కు ఆతిథ్యం ఇచ్చారు. ఇండియాకు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌కు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదు. ఇండియాను కాదని పాకిస్తాన్‌కు ప్రాధాన్యమివ్వడం తప్పు" అని టోనీ అబాట్ వ్యాఖ్యానించారు. ఇండియా విషయంలో అమెరికా అనవసరంగా ఈ వైఖరి పాటిస్తున్నట్లుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరాన్ సంక్షోభంపై కూడా ఆయన మాట్లాడారు. "ఇరాన్‌లో పాలన మారుతుందో లేదో కచ్చితంగా చెప్పలేం. ఇరాన్‌లోని అనేకవర్గాలపై ఇప్పటి పాలకులకు ఉన్న పట్టును మనం తక్కువగా అంచనా వేయకూడదు. ఏదేమైనా ఇస్లామిక్ పరిపాలనే ఉంటుంది. అయితే, ఎలాంటి ప్రభుత్వం కొనసాగినా ఇరాన్ ఇప్పటిదాకా అనుసరించిన దూకుడు వైఖరి ఉండదనుకుంటున్నాను" అని టోనీ అబాట్ అన్నారు.

# మైనర్ పై ట్రంప్ లైంగిక వేధింపులు

### ఎప్‌స్టీన్ కీలక పత్రాలు విడుదల

**అమెరికా 07 మార్చి (నేటి దర్శిని ప్రతినిధి)**
అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం దాడులు కొనసాగుతున్న వేళ .... తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కీలక విషయాలు వెలుగుచూశాయి. తాను 13-15 ఏండ్ల వయసులో ఉన్నప్పుడు ట్రంప్ తనపై లైంగిక దాడి చేశారంటూ ఓ మహిళ ఆరోపణలకు సంబంధించిన కీలకపత్రాలు విడుదలయ్యాయి. ఇప్పటివరకు విడుదల చేసిన ఎప్‌స్టీన్ పైళ్లలో ఇవి లేవు. అవి డూప్లికేట్ అని రాసి ఉన్న పత్రాల్లో



కలిసిపోవడంతో గతంలో వాటిని విడుదల చేయలేదని న్యాయ శాఖ తెలిపింది. ఆ మహిళ 2019లో ఎఫ్‌బిఐకు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం .... బాలల లైంగిక నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్ న్యూయార్క్ లేదా న్యూ జెర్సీ నగరాలలో తనను ట్రంప్‌నకు 1980లో పరిచయం చేశాడని, అప్పుడు తన వయసు 13-15 మధ్య ఉందని తెలిపింది. తర్వాత ట్రంప్ తనతో బలవంతంగా అసభ్యకరంగా ప్రవర్తించాడని ఆ మహిళ ఆరోపించింది. తాను తిరస్కరించగా, ట్రంప్ తనను కొట్టాడని వివరించింది. ఈ నేపథ్యంలో ... కీలకమైన ఎప్‌స్టీన్ ఫైళ్లను దాచడానికి ప్రభుత్వం ప్రయత్నించిందని డెమోక్రాట్లు ఆరోపించారు. దీనిపై విచారణకుగాను అటార్నీ జనరల్ బాండీకి సమన్లు జారీ చేయాలని హౌస్ కమిటీ నిర్ణయించింది.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

● గ్రామ సర్పంచ్ గోదా శ్రీశైలం



**మిడ్జిల్. మార్చి 07.( నేటి దర్శిని ప్రతినిధి)**
అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న పథకాలను పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గోద శ్రీశైలం అన్నారు. శనివారం మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామపంచాయతీలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో భాగంగా. అంగన్వాడీ టీచర్ రాణి. ఏఎన్ఎం నీలమ్మ. ఆధ్వర్యంలో. లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి. ఉపసర్పంచ్ మాట్లాడుతూ. ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాలను అంగన్వాడి విద్యార్థుల తోపాటు గర్భిణీ స్త్రీలు. కిశోర బాలికలు. బాలింతలు. తూచా తప్పకుండా అంగన్వాడి కేంద్రానికి చేరుకొని అంగన్వాడి ద్వారా అందించే పోస్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తిన్నప్పుడే. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్ధన్. అంగన్వాడి ఆయా లావణ్య.భాస్కర్ రెడ్డి శ్రీనివాసులు మల్లేష్. నరేష్. మల్లేష్. ఆశ వర్కర్ యాదమ్మ. గ్రామస్తులు. తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని వేగంగా పూర్తి చేయండి..

● కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి..





**ఆమనగల్, మార్చి07(నేటి దర్శని ప్రతినిధి);**
ఆమనగల్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను శనివారం నాడు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పత్యానాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ గీతా చారి,మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ , డి ఎం అండ్ హెచ్ ఓ లలిత, కౌన్సిలర్ నాగిళ్ల జగన్, కోగోరి అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బరిగెల వెంకటయ్య ఏకగ్రీవం



**మిడ్జిల్, మార్చి07 (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండల కేంద్రంలో అంబెడ్కర్ సంఘ అధ్యక్షులు దేవయ్య ఆధ్వర్యంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. త్వరలోనే కాంస్యవిగ్రహంతో పాటు గ్రంథాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బరిగెల వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు బరిగెల బాలయ్య, ఉపాధ్యక్షులు బుచ్చయ్య , మావిళ్ళ వెంకటయ్య , ప్రధాన కార్యదర్శి బరిగెల వెంకట్ సాగర్, కోశాధికారి బరిగెల సుదర్శన్, సహాయ కార్యదర్శి బరిగెల దేవరాజ్ , ప్రచార కార్యదర్శి బరిగల రవీంద్ర, సలహాదారులుగా : బరిగెల దానియల్, బరిగెల రాములు, బరిగెల వెంకటయ్య, ఎర్రోళ్ల మల్లేష్ మన్యం కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బరిగె వెంకటయ్య

# భద్రకాళి దేవస్థానంలో శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరించిన

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**ఉమ్మడి వరంగల్, మార్చి 7 (నేటి దర్శిని బ్యూరో):**
శ్రీ సోమేశ్వర ఆస్ట్రాలజికల్ సెంటర్ వ్యవస్థాపకుడు స్వర్ణకంకణదారి , జ్యోతిష్య బ్రహ్మ శివశ్రీ కాళేశ్వరం సుమన్ శర్మ రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగాన్ని భద్రకాళి దేవస్థానంలో అమ్మవారి సన్నిధానంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ ఆవిష్కరించారు. పూజ అనంతరం మొదటి పంచాంగము ఆగమ సామ్రాట్ భద్రకాళి శేషుకు అందజేశారు .ఈ సందర్భంగా సుమన్ శర్మ మాట్లాడుతూ మన హిందూ జీవన సాంప్రదాయ విధానంలో ఉగాది పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. తిథి ,వారము, నక్షత్రము, యోగము, కరణముల గురించి సవివరముగా తెలియజేసేదే పంచాంగం అని , భారతీయ జీవన సంస్కృతిలో వేదములు షట్ శాస్త్రములు చాలా ముఖ్యమైనవి అన్నారు. వేద పురుషుని కంగభూతములైన శాస్త్రములు శిక్ష , కల్పము , వ్యాకరణము, నిరుక్తము , చందస్సు ,జ్యోతిష్యం. జ్యోతిషాం అయనం చక్షుః వేద పురుషునికి జ్యోతిష్య శాస్త్రముకనులాంటిద న్నారు. జ్యోతిసాం సూర్యాది గ్రహాణాం బోధకం శాస్త్రమ్ జ్యోతిష్యమునకు సాక్షిభూతములు సూర్యచంద్రులు కాల గణనమునకు పంచాంగము ఆధారభూతము కాగలదన్నారు. ఇది ఒక విస్తృత విశ్వగోళశాస్త్ర రహస్యమని,భారతీయ ఆర్ష విద్యలపట్ల గౌరవమున్న ప్రతి మానవుడు పంచాంగాన్ని అభిమానించాలన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని , ధరలన్నీ కూడా నియంత్రలో ఉండాలని , ప్రభువుల మధ్య మంచి స్నేహ భావము ఉండాలని , పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని , ఏలాంటి భయంకరమైన యుద్ధాలు జరగకుండా ప్రజలందరూ సంతోషంగా ప్రశాంతముగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ కాళేశ్వరం సుమన్ శర్మ జ్యోతిష్య శాస్త్రంలో విశేష అనుభవం కలిగిన నిపుణులని,



ఆయన జ్యోతిష్య శాస్త్రంలో ట్రిపుల్ పిహెచ్డి చేసిన మహా పండితులుగా పేరుగాంచిన మహానుభావుడని, సుమన్ శర్మ జ్యోతిష్యం మాత్రమే కాకుండా వాస్తు, సంఖ్యాశాస్త్రం, వైద్య జ్యోతిష్యం వంటి అనేక విభాగాల్లో దిగ్గజం అని కొనియాడారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ సంతోషంగా ప్రశాంతముగా ఉండాలని ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

## - తెలిపిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**మిడ్జిల్,మార్చి 07, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జిల్లా పోలీస్ శాఖ తరపున జిల్లా లోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మహిళలకు గౌరవం, సమాన హక్కులు మరియు అవకాశాలు లభించే సమాజమే నిజమైన అభివృద్ధిని సాధించగలదని పేర్కొన్నారు. నేటి మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయాలు వంటి అనేక రంగాల్లో తమ ప్రతిభను నిరూపిస్తూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు తమ ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు సాగితే దేశ అభివృద్ధిలో మరింత భాగస్వాములు అవుతారని అన్నారు. మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్స్, కళాజాత బృందాల ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.మహిళలు తమ హక్కులు,



మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపిఎస్

చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి మహిళ ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పిలుపునిచ్చారు.

# వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

**హయత్ నగర్,మార్చి07 (నేటి దర్శిని):**
హయత్ నగర్ మండల ఆఫీస్ సమీపంలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకులుగా ఎత్తరి బీంరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రెటరీ,ఆధ్వర్యంలో కొనసాగింది ఆవిష్కరణ మహోత్సవానికి హాజరైన నాయకులు సామ తిరుమలరెడ్డి ,మాజీ కార్పొరేటర్ హయత్ నగర్, కొప్పుల నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్ మనసురాబాద్, గజ్జి భాస్కర్ టిపిసిసి సెక్రటరీ, భాస్కర్ సాగర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నక్క రంజిత్ గౌడ్ తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ,రవీందర్ గౌడ్ బి ఆర్ ఎస్ నాయకులు చెన్న గౌని రవీందర్ గౌడ్ హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పారంద స్వామి,



ఎర్ర రవీందర్, మెకాను మారీ, ముఖ్యులుగా హాజరైనారు. వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితంగా పోరాడిన నాయకుడు , ఒక కులానికి పరిమిత మైన వ్యక్తి కాదు దేశ నాయకులలో సమకాలీకుడైన నాయకుడు అని అతని,పోరాటాల గురించి, వివరించారు. ఆయన స్పూర్తి తో నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వెల్లడించారు. హాజరైన ప్రజానీకం వారి మాటలకు




ఆకర్షితులైనారు, స్థానిక ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. పోలీస్ శాఖ వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిలిచారు అని తెలియజేశారు.

# గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మిడిదొడ్డి విజయ్ కుమార్ గృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం



**మిడ్జిల్, మార్చి 07, (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండల కేంద్రంలో వ్యాపార సంఘం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి విజయ్ కుమార్



గృహంలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి హైమావతి బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ టి. జ్యోతి ,వ్యాపార సంఘం అధ్యక్షులు గంజి కృష్ణ ,గణేష్ బతుకమ్మ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ,నాయకులు ,పాత్రికేయులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వ్రతంలో వ్యాపార సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

# ఘనంగా పీఎం సంసద్ ఖేల్ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

- క్రీడలతో యువతకు శిస్సు, శక్తి డీకే అరుణ
- గ్రామీణ యువత జాతీయ స్థాయిలో రాణించాలి ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి
- యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు పీఎం స్కీమ్ కార్యక్రమం
- క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలనే లక్ష్యంతో ఖేల్ మహోత్సవం





**మహబూబ్‌నగర్, మార్చి 7 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** గ్రామీణ ప్రాంతాల యువతీ యువకులు క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు భాజపా రాష్ట్ర నాయకులు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం పీఎం సంసద్ ఖేల్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్న యువతకు సరైన అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా క్రీడా ప్రోత్సాహ కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. క్రీడల ద్వారా యువతలో నిబద్ధత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, ఈ లక్షణాలు భవిష్యత్తులో వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని పేర్కొన్నారు. ఖేలో ఇండియా వంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి ప్రోత్సాహం అందిస్తున్నాయని తెలిపారు. ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, పీఎం రాఖవీ అసెంబ్లీ కోఆర్డినేటర్లు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం





**ఖమ్మం రూరల్,మార్చి 07 (నేటి దర్శిని):** ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్,ఉప సర్పంచ్ షేక్ దావూద్,మాజీ ఏఏపిసి చైర్మన్ పప్పుల విజయ,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ పప్పుల రమణ,మాజీ జెడ్పీటీసీ పెరుమాళ్లపల్లి మోహనరావు లు మాట్లాడుతూ...విద్యార్థులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు ప్రతి సంవత్సరం కల్పిస్తున్నామని,గత ఏడాది 10వ తరగతి లో 100శాతం ఉత్తీర్ణత సాధించామని వారందరికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రోత్సాహకాలను, నగదు బహుమతులను అందజేశామని, ఈ సంవత్సరం కూడా మంచిగా చదువుకొని గ్రామానికి,గురువులకు,తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పప్పుల రమాదేవి రిటైర్డ్ ఉద్యోగి ప్రతి సంవత్సరంలానే ఈసారి కూడా విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ లు ,పెన్నులు అందించారు.గతేడాది ఉత్తీర్ణత సాధించిన మొదటి,రెండవ,మూడవ స్థానంలోని విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ మోహనరావు 3వేల 500 నగదును అందజేశారు.2వ వార్డు సభ్యులు తంగెళ్లపల్లి నారాయణమ్మ విద్యార్థులకు కంపాస్ బాక్స్, స్కేల్స్,పెన్సిల్స్ అందజేశారు. అలాగే కొత్తగా ఎన్నికైన ఏఏ పిసి చైర్మన్ రమాదేవి కి స్వాగతం పలుకుతూ మాజీ చైర్మన్ విజయకు వీడ్కోలు సన్మానం చేసిన అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగులమీరా,సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్,రిటైర్డ్ ఆర్.ఐ. కనకయ్య,ఉపాధ్యాయులు సతీష్, పార్వతి, కమల,వార్డు సభ్యులు కందుల భాస్కర్,గుండె తిరపయ్య, మోత్కురి లక్ష్మయ్య, విద్యార్థిని, విద్యార్థులు, ఆఫీస్ సబార్డినేట్ రఫీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నవోదయ పాఠశాలలో సైన్స్ ఫెయిర్, ఇంగ్లీష్ ఫెయిర్





- మహిళా దినోత్సవం వేడుకలు
- పాఠశాల కరెస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్

**చింతపల్లి, మార్చి 7 (నేటి దర్శిని ప్రతినిధి):** చింతపల్లి మండలంలోని కుర్మేడ్ ఎక్స్ రోడ్డు వద్ద గల నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం పాఠశాల కరెస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్, ఇంగ్లీష్ ఫెయిర్ మరియు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుర్మేడ్, గొల్లపల్లి గ్రామాల సర్పంచులు కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య, అనంతుల శీను గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శిస్తూ వాటి గురించి చక్కగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, విజ్ఞానం పెంపొందుతాయని తెలిపారు. అలాగే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు అనంతుల పవన్ గౌడ్, గోరేటి మహేష్, పాఠశాల ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, వెంకటేష్, సంధ్యారాణి, కావ్య, మాలతి, మమత, అమ్రిన్, శివాని, జ్యోతి, స్వప్న, శిరీష, దివ్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలి..

- వైస్ చైర్మన్ తల్లోజు గీతాచారి విద్యార్థినిలకు పిలుపు...




**ఆమనగల్, మార్చి07(నేటి దర్శిని ప్రతినిధి);** సమాజంలో ప్రతి ఒక్క అమ్మాయి ఉన్నత చదువు చదవడంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తల్లోజు గీతాచారి అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని అరబిందో హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైస్ చైర్మన్ తల్లోజు గీతచారి, కౌన్సిలర్ దోలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గీత చారి మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, మహిళలు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సుధీర్ రెడ్డి అకాడమిక్ అడ్వైజర్ ప్రేమ కుమారి ప్రిన్సిపాల్ నాగమణి ఉపాధ్యాయ బృందం రాధా,సునీత, సౌమ్య ,సౌజన్య, ప్రియాంక,బోడ నరేష్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- బిజెపి జిల్లామహిళా మోర్చా అధ్యక్షురాలు సాహిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డీకే.అరుణ






**మిడ్జిల్, మార్చి 07, (నేటి దర్శినిమహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ ఉపాదీక్షురాలు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలుడికె అరుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్షం కోసం కష్టమైన ఇష్టంగా పనిచేయాలి అప్పుడే మనం విజయం సాధించగలము. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల లో,మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన మహిళ లు ఓడి పోయిన మణి నిరాశ చెంద కుండ ముందుకు సాగాలి. ప్రజల మధ్య ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలి. బిజెపి లో మహిళలకి మంచి ప్రాధాన్యతనిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళా బిల్లు ఆమోదం పొందనున్నది. వికసిత్ భారత్ లక్షంతో మోడి ముందుకు పోతున్నారు. వారి లక్య సాధనలో మనమూ బాగామ్యూలం కావాలి.ఈ సమావేశములో జాతీయ కౌన్సిల్ సభ్యురాలు జి పద్మజా రెడ్డి,జయశ్రీ, బాలిశ్వరమ్మ, మహిళ కార్పొరేటర్స్ జ్యోతి, శ్రీలేఖ, సువర్ణ, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ రమేష్ కుమార్, కిరణ్ కుమార్ రెడ్డి, పాండు రంగారెడ్డి, పి. యాదయ్య,పెద్ద నరసింహులు, అచ్చు గట్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ చేసిన కృష్ణ గోపాల్ సేవా సమితి

- వేసవి కాలం సందర్భంగా సేవా కార్యక్రమం





**ఎల్.బి.నగర్,మార్చి07 (నేటి దర్శిని):** మండే ఎండల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగను పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రయాణికులు, కార్మికులు మరియు స్థానిక ప్రజలకు చల్లని మజ్జిగ అందజేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మరియు అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండుతున్న ఎండలో కూడా మానవాళికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న కమిటీ అధికారులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉపశమనం కలిగించే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు బుగ్గారావు శరత్ చంద్ర గుప్త





**చైతన్యపురి, మార్చి07 (నేటి దర్శిని):** చైతన్యపురి డివిజన్‌లోని ప్రభాత్ నగర్ కాలనీ, ఫణిగిరి కాలనీలలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగ్గారావు శరత్ చంద్ర గుప్త శనివారం కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పకుండా పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రకాష్, రాహుల్, కిరణ్, సంతోష్, వెంకటాచారి, కనకరాజు, ఆంజనేయులు, శ్రీహరి, పాశం శ్రీకాంత్, బంటీ తదితరులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్.పి.హెచ్.ఎస్ కుర్మపల్లి లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**చింతపల్లి మార్చి 7 (నేటి దర్శిని ప్రతినిధి):** చింతపల్లి మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ కుర్మపల్లి పాఠశాలలో 2026 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కట్టా మహేష్ , ఉపసర్పంచ్ చైర్మన్ లక్ష్మమ్మ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాచారి మరియు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాలలో నేర్చుకున్న విద్య, క్రమశిక్షణ మరియు విలువలను జీవితాంతం పాటిస్తూ ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కట్టా మహేష్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలలో ఉపయోగపడేలా ఎగ్జామ్ ప్యాడ్స్‌ను గిఫ్ట్‌గా అందజేశారు. విద్యార్థులు రాబోయే ఎస్ఎస్‌సి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు మరియు అతిథులు శు భాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ కౌన్సిలర్ జెల్లా శ్రీనివాస్ ధనమ్మను సత్కరించిన బి.ఎస్ యాదవ్



**చండూరు,మార్చి07 (నేటి దర్శిని):** చండూరు మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ జెల్లా శ్రీనివాస్ ధనమ్మను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సౌత్ ఇండియా డైరెక్టర్ బి.ఎస్ యాదవ్ ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం అందించారు.

ఈ సందర్భంగా బి.ఎస్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న జెల్లా శ్రీనివాస్ ధనమ్మ సేవలు ప్రశంసనీయమని అన్నారు. స్థానిక అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. జెల్లా శ్రీనివాస్ ధనమ్మ మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయడంలో ముందుండాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటా: ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**చంపాపేట్, మార్చి07 (నేటి దర్శిని):** నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. చంపాపేట్ డివిజన్ పరిధిలోని పద్మనగర్, న్యూ పద్మనగర్ కాలనీలలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యటించిన ఆయన అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

అనంతరం ఉదయ్ నగర్, సామ సరస్వతి కాలనీ, క్రాంతి నగర్, ఎంఆర్ఆర్ కాలనీలకు చెందిన నివాసులతో నిర్వహించిన సమావేశంలో కాలనీ వాసులు మాట్లాడారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషితో పద్మనగర్ ప్రధాన రహదారి నుంచి సామ సరస్వతి నగర్ కాలనీ వరకు బాక్స్ డ్రైన్స్ నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. గతంలో పద్మనగర్ ప్రధాన రహదారి నుంచి రాంరెడ్డి చికెన్ షాప్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పటి వరకు పూర్తైన బాక్స్ డ్రైన్స్ ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరిన వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చి పనులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సబ్ రోడ్లలో రోడ్లు



వేయడానికి ముందు ఎత్తుపల్లాలను సరిచూసి పనులు చేపట్టాలని సూచించారు. కొన్ని గల్లీలలో రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాలను పక్కకు మార్చిన తర్వాత రోడ్లు వేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షం పడినా కాలనీలు జలమయమయ్యేవని గుర్తు చేశారు. మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా ముందుచూపుతో ఎస్.ఎన్.డి.పీ పనుల ద్వారా బాక్స్ డ్రైన్స్, ట్రంక్ లైన్స్ నిర్మించి వరద నీటి సమస్యలకు పరిష్కారం కల్పించామని తెలిపారు. ప్రస్తుతం సుమారు 95 శాతం బాక్స్ డ్రైన్స్ పనులు పూర్తయ్యాయని, త్వరలో పూర్తి స్థాయిలో పనులు ముగుస్తాయని చెప్పారు. పనులు పూర్తైన తర్వాత మిగిలిన ప్రదేశాల్లో సీసీ రోడ్లు వేయనున్నట్లు హామీ ఇచ్చారు.అలాగే కొన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు, డ్రైనేజీ తదితర పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు.


ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు శ్రీనివాస్, భవ్య, ఎలక్ట్రిసిటీ అధికారులు శ్రీనివాస్, నాయకులు సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, చీర శ్రీనివాస్, రవి ముదిరాజ్, గండికోట శ్రీనాద్, సదానంద్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ఉమ మహేశ్వర్, చలమల యాదిరెడ్డి, సత్తి రెడ్డి, బొంబాయి, సురేందర్ రెడ్డి, రాజశేఖర్, రమాదేవి, కల్పనతో పాటు కాలనీ వాసులు జయవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అల్లంపల్లి శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ రెడ్డి, అమరేందర్ సాగర్, అనంతరెడ్డి, నర్సింహా ముదిరాజ్, మహిపాల్ రెడ్డి, ఆనంద్, దివాకర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేర్‌వెల్ పార్టీ పేరిట ఫీజుల దోపిడీ..!



- 9వ తరగతికి రూ.1,500.. 10వ తరగతికి రూ.600 వసూలు ఆరోపణ
- డబ్బులు ఇవ్వకపోతే విద్యార్థులపై అసభ్య పదజాలం
- గంటల తరబడి నిలబెట్టి మానసిక వేదన కలిగించిన యాజమాన్యం
- విద్యాహక్కు చట్టం సెక్షన్ 17 ఉల్లంఘన అంటూ ఆగ్రహం
- షాపింగ్ కాంప్లెక్స్‌లో స్కూల్ నిర్వహణపై తీవ్ర విమర్శలు
- ఆటస్థలం లేకుండా పాఠశాల నడుపుతున్నారన్న ఆరోపణ
- మౌలిక వసతుల లేమిపై విద్యాశాఖను ప్రశ్నించిన ఆర్టీఐఎస్ఎస్
- వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరిక
- రవీంద్ర భారతి స్కూల్ అరాచకాలపై ఆర్టీఐఎస్ఎస్ గర్జన

**దేవరకొండ, మార్చి07 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ వ్యవహరిస్తున్న తీరు తీవ్రంగా ఖండనీయమని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్టీఐఎస్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు కె. బాబు రామ్ నాయక్ మండిపడ్డారు. విద్యను అందించాల్సిన విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో విద్యార్థులను వేధించడం దుర్మార్గమని శనివారం ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఫేర్‌వెల్ పార్టీ పేరుతో పాఠశాలలో విద్యార్థుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 9వ తరగతి విద్యార్థుల నుంచి రూ.1,500, 10వ తరగతి విద్యార్థుల నుంచి రూ.600 బలవంతంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. డబ్బులు లేవని చెప్పిన విద్యార్థులపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అసభ్య పదజాలంతో దూషించడం అమానుషమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులు కట్టలేదనే కారణంతో విద్యార్థులను రెండు గంటల పాటు ఆఫీస్ గది ముందు నిలబెట్టి శిక్షించడం తీవ్రంగా




ఖండనీయమని పేర్కొన్నారు. "మీ తల్లిదండ్రులు ఇస్తారు.. మీరు ఇవ్వడం లేదు" అంటూ చిన్నారులను మానసిక వేదనకు గురిచేయడం విద్యాహక్కు చట్టం (RTI) సెక్షన్ 17కు వ్యతిరేకమని అన్నారు. పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో ఇలాంటి ఒత్తిడి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని హెచ్చరించారు. ఇదిలా ఉండగా పాఠశాల భవనం కూడా నిబంధనలకు విరుద్ధంగా ఉందని బాబు రామ్ నాయక్ ఆరోపించారు. మెయిన్ రోడ్డుపై ఉన్న ఒక షాపింగ్ కాంప్లెక్స్‌లో కింద షాపులు నిర్వహిస్తూ పైన స్కూల్ నడపడం విద్యార్థుల భద్రతకు ప్రమాదకరమని అన్నారు. అగ్నిప్రమాదం వంటి ఘటనలు జరిగితే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. అలాగే పాఠశాలలో కనీసం ఆటస్థలం కూడా లేదని, భారీగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్ల పరిస్థితి దారుణంగా ఉందని విమర్శించారు.విద్యార్థులను దూషించి మానసిక వేదనకు గురిచేసిన ప్రిన్సిపాల్ మరియు సంబంధిత సిబ్బందిపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కమర్షియల్ కాంప్లెక్స్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ పాఠశాల గుర్తింపును విద్యాశాఖ రద్దు చేయాలని కోరారు. విద్యార్థుల వివరాలు గోప్యంగా ఉంచి అధికారులు తక్షణమే పాఠశాలను తనిఖీ చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆర్టీఐఎస్ఎస్ విజ్ఞప్తి చేసింది. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చుకుంటే చూస్తూ ఊరుకోమని, విద్యార్థులను వేధించే సంస్కృతిని దేవరకొండలో సహించబోమని కె. బాబు రామ్ నాయక్ హెచ్చరించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించకపోతే ఆర్టీఐఎస్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు.

# ఆమనగల్లు లైన్స్ క్లబ్ కు అవార్డుల పంట.....

**అత్యుత్తమ క్లబ్ గా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్..**
**ఉత్తమ అధ్యక్షుడిగా లయన్ కే.గోవర్ధన్ రెడ్డి..**
**ఉత్తమ కార్యదర్శిగా గంప శ్రీనివాస్ గుప్తా..**
**అత్యుత్తమ పిఆర్ఓ గా ఎంఏ పాష....**

**ఆమనగల్, మార్చి 07(నేటి దర్శిని ప్రతినిధి);** లయన్స్ క్లబ్ జిల్లా 320 రీజియన్ 1లో వైలెట్ రీజియన్ సమావేశం గోవాలోని పనాజీలో రేజింత బై వాచ్ రిసార్ట్స్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ కు అవార్డుల పంట పండిందని క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తెలిపారు. రీజియన్ చైర్ పర్సన్ లయన్ సంపతి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లుకు 12 అవార్డులు లభించాయి. అత్యుత్తమ క్లబ్ గా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఎంపికయింది. ఉత్తమ అధ్యక్షుడిగా లయన్ గోవర్ధన్ రెడ్డి ఉత్తమ కార్యదర్శిగా గంప శ్రీనివాసులు తమ కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డి క్లబ్ అత్యుత్తమ పిఆర్ఓగా ఎంఏ పాషా




కు అవార్డు ల్యాబ్ టెక్నీషియన్ లయన్ సంపత్ కుమార్ అవార్డు లైన్స్ క్లబ్ సమన్వయకర్త వీర బొమ్మ బిక్షపతికి, పర్మినెంట్ ప్రాజెక్ట్, మీల్స్ ఆన్ వీల్స్, కంటి వైద్య శిబిరాలు, మెగా వైద్య శిబిరాలు, ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం ,గుండె సంబంధిత వైద్య పరీక్షలు, చేసినందుకుగాను ఈ అత్యుత్తమ అవార్డులు లభించాయని వారు పేర్కొన్నారు.2025 - 2026 సంవత్సరానికి గాను సేవలు అందించినందుకు రీజినల్ లో అవార్డులకు ఎంపిక చేసిన సిబ్బందికి సభ్యులకు, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు. క్లబ్ చేపట్టే సేవ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్క లైన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు మల్టీపుల్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జి చిన్న కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి చైర్మన్, మాస్టర్ ఆఫ్ షేర్మని, డాక్టర్ వి దామోదర్ రెడ్డి రీజియన్ కార్యదర్శి పి వెంకటరెడ్డి, చార్టర్ నైట్ చైర్మన్ కండే ఓంకారం, రామిరెడ్డి జిల్లా చైర్మన్లు ఎన్నం హరికాంత్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్, వెంకటేష్, అర్థం మనోహర్, డాక్టర్ వెంకట్ రెడ్డి, విష్ణు వాస్ రెడ్డి, లయన్ గీతా నరేందర్ రెడ్డి, గుజ్జరి నరసింహా, యాదయ్య ,క్లబ్ పిఆర్ఓ పాషా, తదితరులు పాల్గొన్నారు.






# ‘ధురంధర్ 2’ అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్!

రణ్‌వీర్ సింగ్ అభిమానులకు మరియు సినీ ప్రియులకు గుడ్ న్యూస్ అందింది. రణ్‌వీర్ సింగ్ నటిస్తున్న భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ ‘ధురంధర్ 2: ది రివెంజ్’ మార్చి 19న విడుదల కాబోతుండగా.. విడుదల తేదీ కంటే పది రోజుల ముందే ఇండియాలో అడ్వాన్స్ బుకింగ్స్‌ను ప్రారంభించారు మేకర్స్. ఇప్పటికే అమెరికా, ఆస్ట్రేలియా వంటి విదేశీ మార్కెట్లలో బుకింగ్స్ ఓపెన్ అయి రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతున్నాయి.మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి మార్చి 18వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచే భారీ స్థాయిలో పెయిడ్ ప్రివ్యూలను ప్లాన్ చేశారు. మొదటి భాగం హిందీలో భారీ విజయం సాధించగా, ఈ సీక్వెల్‌ను తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు. సుమారు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో వస్తున్న ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద రూ.1400 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన నేపథ్యంలో, రెండో భాగంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా పోటీగా రావాల్సిన యష్ ‘టాక్సిక్’ సినిమా జూన్ నెలకు వాయిదా పడటంతో, ‘ధురంధర్ 2’ బాక్సాఫీస్ వద్ద సోలోగా సరికొత్త రికార్డులు సృష్టించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ధురంధర్ 2’తో రాబోతున్న ‘రాజా శివాజీ’ టీజర్.!




బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్ 2’ విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం మార్చి 19, 2026న తెలుగు, హిందీతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో ఘనంగా విడుదల కానుంది. అయితే, ఈ సినిమా చూడటానికి వెళ్లే ప్రేక్షకులకు మేకర్స్ ఒక భారీ సర్ప్రైజ్ ప్లాన్ చేశారు. ‘ధురంధర్ 2’ థియేట్రికల్ రన్‌తో పాటు మరో రెండు క్రేజీ బాలీవుడ్ చిత్రాల టీజర్లను కూడా అటాచ్ చేయాలని జియో స్టూడియోస్ నిర్ణయించినట్లు తెలుస్తుంది.రితేష్ దేశ్‌ముఖ్ దర్శకత్వంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా రూపొందుతున్న చారిత్రాత్మక చిత్రం ‘రాజా శివాజీ’. ఈ సినిమా టీజర్‌ను ధురంధర్ 2 స్క్రీనింగ్ సమయంలో ప్రదర్శించబోతున్నట్లు సమాచారం. మే 1న విడుదల కానున్న ఈ సినిమాలో అభిషేక్ బచ్చన్, సంజయ్ దత్, విద్యాబాలన్ వంటి దిగ్గజ తారలు నటిస్తున్నారు. వీటితో పాటు, షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక మందన్న కలయికలో రాబోతున్న రొమాంటిక్ సీక్వెల్ ‘క్యాక్టెయిల్ 2’ టీజర్ కూడా ప్రేక్షకులను అలరించనుంది. సెప్టెంబర్ 2026లో విడుదల కానున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, భారీ యాక్షన్ సన్నివేశాలతో రూపొందిన ‘ధురంధర్ 2’ చిత్రానికి సెన్సార్ బోర్డు (జదీఖీజ) ‘ూ’ సర్టిఫికేట్ ఇచ్చింది. దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ నిడివితో వస్తున్న ఈ చిత్రం, ఒకే టికెట్‌పై మూడు భారీ సినిమాల విజువల్స్‌ను చూసే అవకాశాన్ని ప్రేక్షకులకు కల్పిస్తోంది.

# కుర్రకారుకు చెమటలు పట్టిస్తున్న వర్ష..

జబర్దస్త్ బ్యూటీ వర్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే లుక్‌లో ఉన్న ఫొటోలు షేర్ చేసింది. ప్రస్తుతం ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల ముద్దుగుమ్మ జబర్దస్త్ వర్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ కామెడీ షో ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకుంది. తన కామెడీ, అందం, తన అల్లరితనంతో ప్రతి ఒక్కరీ మనసు దోచుకొని, అందరి ఫేవరెట్ అయిపోయింది.టీవీ సీరియల్స్ ద్వారా కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీ, సీరియల్స్ ద్వారా అంతగా ఫేమ్ రాకపోవడంతో, జబర్దస్త్ లోకి అడుగు పెట్టింది. ఇమ్మ్యానుయేల్, సరసన లేడీ కమెడియన్‌గా చేసి తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.వీరిద్దరి స్కిట్స్ చాలా బాగుండేవి. అంతే కాకుండా వీరి స్కిట్స్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేవి. దీంతో అందరి కళ్లు ఈ బ్యూటీపైనే పడ్డాయి, తన కామెడీ, అందంతో ప్రతి ఒక్కరీని ఆకట్టుకొని మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పుడు శ్రీ దేవి డ్రామా కంపెనీలో కూడా ఈ బ్యూటీ సందడి చేస్తుంది.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. ఇవి ప్రతి ఒక్కరినీ తెగ ఆకట్టుకుంటున్నాయి. వీటిని చూసిన వారందరూ బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.



# తల్లైనా తరగని అందం.. న్యూ లుక్‌లో అదిరిపోయిన కాజల్!



అందాల ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు, పెళ్లై ఓ బిడ్డకు తల్లైనా ఈ అమ్మడు అందం తరగలేదనే చెప్పాలి. ఇప్పుడు కూడా తన క్యూట్ నెస్‌తో ఈ బ్యూటీ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా న్యూ లుక్‌లో తన అందాలతో ఈ అమ్మడు ప్రతి ఒక్కరినీ ఫిదా చేసింది. మరి మీరు కూడా ఈ అమ్మడు ఫొటోలపై ఓ లుక్ వేయండి. టాలీవుడ్ ముద్దుగుమ్మ , బ్యూటీ కాజల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. చందమామ సినిమాతో తెలుగు వెండితెరపైకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఈ మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ ఆ సినిమాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి.కానీ రాజమౌళి దర్శకత్వంలో, రామ్ చరణ్ సరసన మగధీర మూవీలో నటించి, ఈ బ్యూటీ ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ముఖ్యంగా ఈ సినిమా సమయంలో ఈ బ్యూటీ యూత్ ఫేవరెట్ హీరోయిన్‌గా మారిపోయింది.మగధీర తర్వాత వరసగా సినిమాలు క్యూ కట్టాయి. దీంతో టాలీవుడ్, బాలీవుడ్, కోలీవు, ఇలా ప్రతి భాషలో చాలా సినిమాల్లో నటించి మెప్పించింది. ముఖ్యగా తెలుగులో స్టార్ హీరోల అందరి సరసన నటించి మెప్పించి. ఇక కెరీర్ మంచి పొజిషన్‌లో ఉండగానే ఈ బ్యూటీ పెళ్లి చేసుకుంది, తర్వాత ఓ బాబుకు జన్మనిచ్చింది.తర్వాత సెకండ్ హిన్నింగ్స్ స్టార్ట్ చేసి మళ్లీ వరసగా సినిమాలు చేస్తూ దూసుకెళ్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఓ వైపు సినిమాల పరంగా బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ వైట్ కలర్ డ్రెస్‌లో న్యూ లుక్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోస్ ప్రతి ఒక్కరినీ తెగ ఆకట్టుకుంటున్నాయి.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365